చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 133 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం - 03 - జులై - 2026 | వెల రూ. 5 /-



## చర్చకు దమ్ముంటే
# అసెంబ్లీ పెట్టండి
- కేటీఆర్

- చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ నేతలే వెనక్కి తగ్గారని కేటీఆర్ విమర్శ
- హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- అప్పులు, గురుకులాల అంశంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్
- తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి జూపల్లి

## చర్చకు పిలిచి
# మొహం చాటేశారు
- మంత్రి జూపల్లిపై హరీశ్ రావు ఫైర్



- చర్చకు పిలిచి మంత్రి జూపల్లి రాలేదని హరీశ్ రావు విమర్శలు
- తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నేతలు, గైర్హాజరైన మంత్రులు
- గన్ పార్క్ వద్దకు వెళ్తుండగా హరీశ్ రావు, ఇతర నేతల అరెస్ట్
- ఖాళీ కుర్చీతో జూపల్లి కోసం కేటీఆర్ ఎదురుచూపులు
- టెండర్లు, అప్పులపై చర్చకు కాంగ్రెస్ భయపడుతోందన్న బీఆర్ఎస్

## విద్యా, వైద్య రంగాలపై కేబినెట్
# వరాల జల్లు

- రాష్ట్రంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అల్పాహారం–మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- కొత్త టిమ్స్ ఆసుపత్రుల్లో నిమ్స్ తరహా సేవల కోసం వేలాది డాక్టర్లు, సిబ్బంది పోస్టులు మంజూరు అయ్యాయి.
- హైదరాబాద్ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి రూ. 7,345 కోట్లతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- కూలీలకు నష్టం జరగకుండా కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త ఉపాధి పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది






**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది. సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని 1 లక్షా 50 వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా ఈ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. వీబీజీ రామ్‌జీ పథకంపై రాష్ట్రాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని మంత్రివర్గ సమావేశం భావించింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. కూలీలకు ఉపాధి భద్రత కల్పించాలన్న లక్ష్యంతో 2006 లో యూపీఏ ప్రభుత్వ హయాంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ పథకంపై గతంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో నియమించిన మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై సమావేశం సుదీర్ఘంగా చర్చించినట్టు వారు తెలిపారు. నిరుపేదల హక్కులు హరించే విధంగా ఉన్న వీబీజీ రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా యధాతథంగా అమలు చేస్తోందని అన్నారు. గత్యంతరంలేని, అనివార్య పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు నష్టం జరగొద్దని ఆ పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని భావించినట్టు చెప్పారు. కొత్తగా అందుబాటులోకి వస్తున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది.....

▸▸2

## హైదరాబాద్‌లో హోటళ్లకు
# మటన్ పేరుతో బీఫ్ సరఫరా..
- ఇద్దరి అరెస్ట్!



- ▸▸ మటన్ పేరుతో బీఫ్ విక్రయం.. 50 కిలోల మాంసం సీజ్
- ▸▸ ఇద్దరిని అరెస్ట్ చేసిన సీసీఎస్, హెచ్-ఫాస్ట్ బృందాలు
- ▸▸ పలు హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తింపు
- ▸▸ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మటన్ పేరుతో బీఫ్ అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టయింది. నగరంలోని పలు హోటళ్లకు కల్తీ మాంసాన్ని సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) మరియు హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (హెచ్-ఫాస్ట్) సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. వారి నుంచి సుమారు 50 కిలోల కల్తీ మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు..

## డీఎస్పీ ఇంట్లో కట్టల కొద్దీ నోట్లు, బంగారం!
### - ఏసీబీ వలలో అవినీతి అధికారి..



- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ భిరెడ్డి అరెస్ట్
- తెలంగాణ, కర్ణాటకలో పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ దాడులు
- విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, 45 ఎకరాల భూములు గుర్తింపు
- రూ.43 లక్షల నగదు, 2 కిలోల బంగారం, 20 కిలోల వెండి స్వాధీనం

## స్పీడ్ పోస్టులో గంజాయి దందా
- భారీ నెట్‌వర్క్ బట్టబయలు చేసిన హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్

- స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠా గుట్టురట్టు
- ఝార్ఖండ్ కేంద్రంగా దేశంలోని 21 రాష్ట్రాలకు డ్రగ్స్ పంపిణీ
- 'మందులు' అని చెప్పి పార్శిళ్లలో గంజాయి ప్యాక్ చేసి దందా
- హైదరాబాద్‌లో ఇద్దరు కొనుగోలుదారుల అరెస్ట్, 2 కిలోల గంజాయి స్వాధీనం

▸▸2



## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం - కేంద్రమంత్రి



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ప్రస్తుత స్థాయి లోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే 2, 3 నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధర లు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీని వల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు.

## వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది
### - బండి సంజయ్

- గురుకుల టెండర్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం
- గన్ పార్క్ వద్ద బహిరంగ చర్చకు కాంగ్రెస్ మంత్రుల పిలుపు
- బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు
- ఇదంతా బిగ్ బాస్ షో అంటూ బీజేపీ నేత బండి సంజయ్ విమర్శ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది. ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను .....

▸▸2

## విద్యా, వైద్య రంగాలపై కేబినెట్

# వరాల జల్లు

మొదటిపేజీ తరువాయి..

సనత్‌నగర్, ఎల్‌బీ నగర్, అల్వాల్ టిమ్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నియమించడానికి 6,278 పోస్టులు మంజూరు చేసింది. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇక్కడ అందించే వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి LOC లు జారీ చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్ –1 లో గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల మేరకు పూర్తి చేయడానికి మంత్రిమండలి పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఫేజ్–1 ప్రాజెక్టు అబివృద్ధి కోసం రూ. 7,345 కోట్లు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రులు పేర్కొన్నారు.

## చర్చకు దమ్ముంటే

# అసెంబ్లీ పెట్టండి

**- కేటీఆర్**

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. సవాళ్లు విసిరే ముందు వాటిని నిలబెట్టుకునే ధైర్యం ఉండాలని అన్నారు. గన్‌పార్క్‌కు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. ప్రభుత్వానికి ఏ అంశంపైనా బహిరంగ చర్చ చేపట్టే ధైర్యం లేదని ఆరోపించారు. హరీశ్‌రావు సహా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందే అన్ని వాస్తవాలు చెప్పాలని భావించినా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన సవాల్ కేటీఆర్, హరీశ్‌రావులకు కాదని తెలిపారు. నేరుగా కేసీఆర్‌కేనని స్పష్టం చేశారు. తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు.

## చర్చకు పిలిచి

# మొహం చాటేశారు

**- మంత్రి జూపల్లిపై హరీశ్ రావు ఫైర్**



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ పోరు తీవ్రరూపం దాల్చింది. గురుకుల పాఠశాలల టెండర్లు, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరిన మంత్రి జూపల్లి కృష్ణారావు, తీరా సమయం వచ్చేసరికి వెనకడుగు వేశారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం చర్చ కోసం తాము తెలంగాణ భవన్‌కు చేరుకున్నా, మంత్రి రాకపోవడంపై ఆయన మండిపడ్డారు. గురువారం హరీశ్ రావు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అదే సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గన్ పార్క్ వద్ద ఉన్నారన్న సమాచారంతో వారు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య స్వల్ప తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. "చర్చకు రమ్మని సవాల్ విసిరింది వాళ్లే, తీరా మేము వస్తే పోలీసులను ప్రయోగించి అడ్డుకోవడం చూస్తుంటే, టెండర్లలో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే వారు పారిపోయారని స్పష్టమవుతోంది" అని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్ర అప్పు రూ. 8 లక్షల కోట్ల నుంచి రూ. 7 లక్షల కోట్లకు ఎలా తగ్గిందో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ఖాళీ కుర్చీ వేసి వేచి చూశారు. పోలీసుల చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ మంత్రులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు బహిరంగ చర్చకు సవాళ్లు విసురుకున్నారు.

## హైదరాబాద్‌లో హోటళ్లకు మటన్ పేరుతో బీఫ్ సరఫరా.. ఇద్దరి అరెస్ట్!

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ నగరంలో మటన్ పేరుతో బీఫ్ అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టయింది. నగరంలోని పలు హోటళ్లకు కల్తీ మాంసాన్ని సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) మరియు హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వెలెన్స్ టీమ్ (హెచ్–ఫాస్ట్) సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. వారి నుంచి సుమారు 50 కిలోల కల్తీ మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు జూలై 1న ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఉస్మాన్ మీట్ షాప్ యజమాని మహ్మద్ ఉస్మాన్, అయాన్ బీఫ్ షాప్‌లో పనిచేసే మహ్మద్ జహంగీర్ పాషాలుగా నిందితులను గుర్తించారు. వీరు మటన్‌లో బీఫ్‌ను కలపడం లేదా బీఫ్‌నే మటన్‌గా నమ్మించి హోటళ్లకు అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది. పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసి, ఈ కల్తీ మాంసం సరఫరా నెట్‌వర్క్‌పై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో ఆహార కల్తీపై హెచ్–ఫాస్ట్ బృందాలు ప్రత్యేక దృష్టి సారించాయి. గత నెల జూన్ 19న కూడా ఓ అక్రమ గోడౌన్‌పై దాడి చేసి, నిషేధిత రంగులు వాడి, పదేపదే వాడిన నూనెతో తయారు చేసిన చికెన్ వంటి 110 కిలోల కల్తీ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజా ఘటనతో నగరంలోని హోటళ్లలో మాంసం నాణ్యతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# డీఎస్పీ ఇంట్లో కట్టల కొద్దీ నోట్లు, బంగారం!

**- ఏసీబీ వలలో అవినీతి అధికారి..**

మొదటిపేజీ తరువాయి..

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ పోలీస్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సంకిరెడ్డి భీంరెడ్డిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులను గుర్తించారు. ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ పర్యవేక్షణలో సుమారు 20 బృందాలు ఈ దాడులలో పాల్గొన్నాయి. హైదరాబాద్ శివారు నార్సింగిలోని 'వెస్సెల్లా మీడోస్'లో ఉన్న భీంరెడ్డి నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో విల్లాలు, పెంట్‌హౌస్‌లు, ఫ్లాట్లు, వాణిజ్య సముదాయాలు, ఖాళీ ప్లాట్లు మరియు వ్యవసాయ భూములకు సంబంధించిన కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల సందర్భంగా రూ. 43.06 లక్షల నగదు, 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులను ఏసీబీ అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు గచ్చిబౌలి, తెల్లాపూర్‌లలో ఫ్లాట్లు, మణికొండలో నిర్మాణంలో ఉన్న వాణిజ్య సముదాయంలో వాటా, సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 45 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. అలాగే 'శ్రీ రాఘవేంద్ర రాక్ శాండ్ మినరల్స్'లో రూ. 75 లక్షల మేర పెట్టుబడులు పెట్టినట్లు నిర్ధారించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, నాగోల్ కామినేని ఆసుపత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ పరిధిలో 400 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేటలో 1,000 గజాల స్థలంతో పాటు వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 19.91 లక్షల నగదు నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న భీంరెడ్డిని అదుపులోకి తీసుకుని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు ఏసీబీ ప్రకటించింది. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మార్కెట్ విలువ కోట్లాది రూపాయల్లో ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తుండగా, ఆస్తులు పూర్తిస్థాయి లెక్కింపు ఇంకా కొనసాగుతోంది.

# స్పీడ్ పోస్టులో గంజాయి దందా

**- భారీ నెట్‌వర్క్ బట్టబయలు చేసిన హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్**

మొదటిపేజీ తరువాయి..

భారత తపాలా శాఖకు చెందిన స్పీడ్ పోస్ట్ సేవలను అడ్డంపెట్టుకుని దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న భారీ అంతరాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ –న్యూ) అధికారులు రట్టు చేశారు. ఝార్ఖండ్ కేంద్రంగా సాగుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేయడంతో పాటు, హైదరాబాద్‌లో గంజాయి కొనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఝార్ఖండ్‌లోని గిరిడ్ జిల్లాకు చెందిన సత్యం మిశ్రా ఈ ముఠాను నడుపుతున్నాడు. స్థానికంగా లభించే గంజాయి ని సేకరించి, 'ఔషధాలు' అని తప్పుడు డిక్లరేషన్‌తో పార్శిళ్లలో ప్యాక్ చేసి, స్పీడ్ పోస్ట్ ద్వారా దేశంలోని 21 రాష్ట్రాలకు పంపేవాడు. వాట్సాప్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఆర్డర్లు తీసుకుంటూ, యూపీఐ ద్వారా నగదు స్వీకరించేవాడు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా రోజుకు రూ. 1 లక్ష, నెలకు రూ. 30 నుంచి 35 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా వార్షిక టర్నోవర్ సుమారు రూ. 4 నుంచి 5 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ముఠాలో సత్యం మిశ్రా సోదరుడు శుభం మిశ్రాతో పాటు మరికొందరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఝార్ఖండ్ నుంచి పంపిన కొన్ని పార్శిళ్లను హైదరాబాద్‌లో అధికారులు అడ్డుకోవడంతో ఈ అక్రమ దందా వెలుగులోకి వచ్చింది. నగరంలో పార్శిళ్లు అందుకున్న సుశాంత్ వ్యాస్, లడ్డూ అనే ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన పోస్టల్ సర్వీసుల్లోని భద్రతా లోపాలను ఎత్తిచూపుతోందని, పార్శిళ్లకు తప్పనిసరిగా స్కానింగ్ ప్రక్రియను అమలు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేతృత్వంలోని 22 మంది సభ్యుల బృందం ఈ ఆపరేషన్‌ను అత్యంత చాకచక్యంగా పూర్తి చేసింది.

## వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

**- బండి సంజయ్**

మొదటిపేజీ తరువాయి..

తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారు.

# చికెన్, గుడ్ల ధరలకు రెక్కలు..

**- సామాన్యుడి జేబుకు చిల్లు..!**

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ఒకప్పుడు సామాన్యుడికి అందుబాటులో ఉన్న చికెన్, కోడిగుడ్లు ఇప్పుడు జేబుకు భారంగా మారుతున్నాయి. గత కొన్ని వారాల్లోనే వీటి ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దీంతో మధ్యతరగతి కుటుంబాలు, నాన్‌వెజ్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వారాంతంలో చికెన్ కొనాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో గత వారం వరకు కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.280 నుంచి రూ.300 మధ్య విక్రయించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రాంతాన్ని బట్టి రూ.300 నుంచి రూ.330 వరకు పలుకుతోంది. విజయవాడలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ కూడా కిలో చికెన్ రూ.320 నుంచి రూ.330 వరకు అమ్ముతున్నారు. కొన్ని రిటైల్ దుకాణాల్లో ధరలు ఇంకా ఎక్కువగా ఉన్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. చికెన్‌తో పాటు కోడిగుడ్ల ధరలు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం రూ.6 నుంచి రూ.7 మధ్య ఉన్న ఒక్క గుడ్డు ధర ప్రస్తుతం రూ.8కు చేరింది. దీంతో 30 గుడ్ల ట్రే కొనాలంటే దాదాపు రూ.240 ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రొటీన్ కోసం గుడ్లపై ఆధారపడే కుటుంబాలకు ఇది అదనపు భారంగా మారింది. ఈ ధరల పెరుగుదలకు




పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఎండల తీవ్రతతో పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ల మరణాలు పెరగడం వల్ల ఉత్పత్తి తగ్గింది. మరోవైపు మొక్కజొన్న, సోయాబీన్ వంటి దాణా ధరలు పెరగడంతో పౌల్ట్రీ నిర్వహణ వ్యయం కూడా పెరిగింది. దీంతో చాలామంది రైతులు కోళ్ల పెంపకాన్ని తగ్గించినట్లు వ్యాపారులు చెబుతున్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్ కావడంతో హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నుంచి డిమాండ్ భారీగా పెరిగింది. సరఫరా తగ్గి, డిమాండ్ పెరగడంతో ధరలు మరింత ఎగబాకుతున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, వంటనూనెల ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు చికెన్, గుడ్ల ధరల పెరుగుదల మరో భారం అయింది.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత షూస్, నోట్‌బుక్స్ పంపిణీ

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా షూస్, నోట్ బుక్స్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, దోమల నివారణ, ఉచిత వైద్య శిబిరాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శ్రీరాములు, శ్రీహరి, శేర్లింగంపల్లి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, శోభారాణి, ఎం పీ పీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్లయ్య, టి. నాగేశ్వర్, తిరుపతమ్మ, సుష్మిత, ఎ ఎ పి సి చైర్మన్ భాగ్యమ్మ, మోహన్, సాయిగాడ్, శ్రీను, రామ్ రెడ్డి, టి. ప్రదీప్, శ్రీశైలం, శేఖర్,




హనుమంతు, తరుణ్, నవీన్, పీ. శ్రీను, రాజు, లావణ్య, అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు , అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది" అనే సంకల్పంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనుందని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వరరావు జన్మదిన వేడుకలు..

## - ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ..

**మియాపూర్, నేటి శుభోదయ :** మియాపూర్ డివిజన్ కి అబ్బూరి శివపూర్ణ పరమేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి కలిసి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.అభిమానులు మధ్య భారీగా టపాసులు కాల్చి, స్వీట్స్, హాట్స్ పంపిణి చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు సుబ్బారావు, బాషా, హరి ప్రసాద్,ప్రసాద్, శేఖర్ నాయుడు, కర్ర మూర్తి, సురేంద్ర, రవి,రాం బాబు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, శ్రీను చౌదరి, పెద్దబాబు, కమలాకర్ రెడ్డి, తులసి, నాని, పవన్ రెడ్డి, బాలు, రాజేష్ , వరుణ్, వీరేంద్ర, గురువులు, నరసింహ, రాము, రాజశేఖర్, నరేష్, డాక్టర్ సుబ్బు, పవన్, రాజు పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ






చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం. సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నాకుటుంబం మరియు మా సోదరుడు అబ్బూరి శివ పూర్ణ పరమేశ్వర రావు కుటుంబం ఎంతో సంతోషంగా, అభిమానం గా, కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆనందంగా వుంటున్నాము. అలాంటి మా సోదరుడు కల కాలం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. మాది రక్త సంబంధం కాకపోయినా మా సంబంధం అంతకంటే ఎక్కువే అని ఆయన తెలిపారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా కొదుమూరి జగన్నాథం





**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొదుమూరి జగన్నాథంను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ నియమించారు. ఆర్యవైశ్య సమాజానికి సేవలందిస్తూ పలు సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జగన్నాథం నియామకం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి సంఘాల్లో అనేక కీలక పదవులు నిర్వహించిన జగన్నాథం విద్య, వైద్యం తదితర రంగాల్లో పేద ఆర్యవైశ్యులతో పాటు ఇతర వర్గాల ప్రజలకు కూడా సేవలందించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో కూడా పలు ఉన్నత పదవులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు.పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దాతల సహకారంతో ఆర్థిక సాయం అందించడంలో ఆయన విశేష కృషి చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలిచి వారి భవిష్యత్తుకు బాసటగా నిలిచారు.ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ బగాయత్ భవన్ నిర్మాణం, హైదరాబాద్ కార్యాలయ పునర్నిర్మాణం, తిరుపతిలో తెలంగాణ భవన్ నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ..... చిరు సత్కారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన శుభసందర్భంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ కో చైర్మన్ కాజా వెంకటేశ్వరరావు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివి 106 ఏ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఖమ్మం అధ్యక్షులు మారేమల్ల రామకృష్ణ కోశాధికారి కొరివెళ్ల గోపాలకృష్ణమూర్తి తదితరులు శాలవాతో సత్కరించి అభినందనలు తెలిపారు.... పదవి పట్ల పలువురు హర్షం ...... రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పులిపాటి ప్రసాద్ కార్యదర్శి కడ వెండి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి చీఫ్ ఆర్డినేటర్ చారుగుళ్ళ లక్ష్మీనరసింహమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వర్ రావు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేటెడ్ కార్యవర్గ సభ్యులు కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్తా తేలుకుంట్ల ధనుంజయ తేలుకుంట్ల ఓంకార్ కొదుమూరి మోహన్రావు విన్నమూరి సుబ్బారావు వెంపటి జగదీష్ కూర శ్రీనివాస్ కడవండి విశ్వనాథ గుప్తా తదితరులు హర్షం వ్యక్తం చేసినారు

# డాక్టర్స్ డే సందర్భంగా మహిళా డాక్టర్ లకి ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం





**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** డాక్టర్స్ డే సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మహి ళా డాక్టర్స్ ని గౌరవించడం, వారి విశిష్ట సేవలకు గాను సన్మానం చేయడం ఒక పౌరుడు గా ఒక సామాజిక భాద్యతగా భావించే ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్, వారి సతీమణి ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ దోనేపూడి రమాదేవి తో కలిసి ప్రముఖ డాక్టర్ భార్గవి చౌదరి ఆరెకపూడి ని గౌరవించుకోవడం, సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉంది,అలాగే మరొక ప్రముఖ డాక్టర్ మొవ్వ రమ్య శ్రీ ని కలిసి గౌరవించుకోవడం, సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఇరువురి డాక్టర్స్ ని శ్రీమతి దోనేపూడి రమాదేవి సాంప్రదాయ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రముఖ డాక్టర్స్ ని సన్మానించుకోవడం మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను అని, కనిపించని దేవుడిని ఎలా పూజిస్తామో, కనిపించే దేవుడు రూపమే ఈ డాక్టర్స్ అని కొనియాడారు, వీరు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారిని గౌరవించుకోవడం, వారికి వృత్తిపట్ల మరింత సంతోషాన్ని కలిగిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోనేపూడి రమాదేవి, ఏం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీకాంత్, కమలాకర్ రెడ్డి, చిన్న, పెదబాబు, రవి, తులసి, రాజేష్ తదితరులు పాల్గొని డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లోని చెన్నారం లో కమదన కిషన్ రావు (56) అనే వ్యక్తి గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు.మృతుడు కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహం ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, నేటి శుభోదయ :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ( పండితాపురం ) గ్రామానికి చెందిన బండి వీరబాబు– నాగమణి ల కుమారుడు చి.నవీన్–చి. ల. సౌ పురందరేశ్వరి( ఖమ్మం జిల్లా వైరా మండలం వైరా గ్రామానికి చెందిన వేముల సీతారాములు కనకదుర్గ ల కూతురు)ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి, కలకాలం అన్యోన్య దాంపత్యంతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరిన బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని, ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి వీరబాబు నాగమణి, బండి నాగేంద్రబాబు బండి ఎల్లయ్య, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య బండి ఉపేందర్, బండి నాగరాజు బండి సాయి, తిరుమల కొండ బాబు, మరియు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో మంచి లాభాలు : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఏన్కూరు, , నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ కొరకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఏన్కూరు మండలం గార్లవోడు గ్రామంలోని కట్టా హరినాథ్ బాబు ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి రైతు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫామ్ సాగు కొరకు మొక్కలు, నిర్వహణ కొరకు, అంతర పంట వేసుకోవడానికి రాయితీ నాలుగేళ్ల పాటు కల్పిస్తూ డ్రిప్ సౌకర్యం కూడా ఇవ్వడం రైతుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు వారి అనుభవాన్ని తెలియజేస్తూ ఎకరానికి ఖర్చు బొను రూ 80,000 లు నికర ఆదాయం వచ్చిందని తనకున్న 10 ఎకరాలలో రూ 8 లక్షల ఆదాయం గడించానని, తనకు ప్రతినెల జీతం లాగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఉద్యాన అధికారి ఆకుల వేణు రైతులకు కల్పిస్తున్న రాయితీ వివరాలను అలాగే అంతర పంటగా కోకో, వక్క, కూరగాయలు ద్వారా



వస్తున్న అదనపు ఆదాయం గురించి వివరించారు. రైతులకు ఆయిల్ ఫామ్ సాగు వైపు మళ్లించాలని ఉద్యాన అధికారి ఆకుల వేణును కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో ఏన్కూరు తాసిల్దార్ శేషగిరిరావు, గోద్రెజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో కార్పొరేటా.. మజాకా..?

- మాల్స్ కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..?
- సామాన్యులకు చలానాలు, కార్పొరేట్లుకు మినహాయింపా..?
- నేషనల్ మార్ట్ కు ప్రత్యేక చట్టమా..?









**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలో నేషనల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, నేషనల్ మార్ట్ "యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్ కు కనీస సౌకర్యం కల్పించకపోవడం ఏంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు నగరంలో చిన్న షాపుల వద్ద ఒక్కటి, రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, నేషనల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. దీంతో "చట్టం అందరికీ సమానమా..? లేక కార్పొరేట్ సంస్థలకు వేర్వేరు నిబంధనలా..?" అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం నిల్**

నేషనల్ మార్ట్ కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా..? అనే అనుమానం కలగమానదు. వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారు..? చిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా..? ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరు అనే దానిపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది.

**అధికారులు స్పందించాల్సిందే**

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మార్ట్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని తెలిపారు.

## రోడ్డు పక్కన మట్టి మాయం ప్రమాదాల అంచున వాహనదారులు!

**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని ప్రధాన రహదారి భీమ్ గల్ నుండి కామరెడ్డి నుండి హైదరాబాద్ కు నిత్యం వందలాది భారీ వాహనాలు, బైకులు ప్రయాణించే ప్రధాన రహదారిపై ప్రయాణం ఇప్పుడు నరకప్రాయంగా మారింది. ఒకవైపు వాహనాల రద్దీ పెరుగుతుంటే, మరోవైపు రోడ్డు పక్కన ఉండాల్సిన రక్షణ మట్టి క్రమంగా మాయమవుతోంది. ముఖ్యంగా సిరికొండ నుండి మొదలుకొని రామడుగు గడ్కోల్ కొండాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల మొదళ్ల వద్ద ఉన్న మట్టిని పక్కనే ఉన్న పొలాల యజమానులు (రైతులు) తవ్వేసి తమ పొలాల్లో కలిపేసుకుంటున్నారు. దీనివల్ల రోడ్డుకు, పక్కన ఉన్న పొలాలకు మధ్య ఉండాల్సిన కనీస స్థలం లేకుండా పోయింది ఈ రహదారిపై వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు పక్కకు తప్పుకోవడానికి కనీస స్థలం లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు పక్కకు దిగాలన్నా, అక్కడ మట్టి లేకపోవడం.. నేరుగా లోతైన పొలాల్లోకి లేదా చెట్లకు ఢీకొట్టే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొలాల్లో మట్టిని కలిపేసుకోవడం కోసం చెట్ల వేర్ల వరకు మట్టిని తొలిగించేస్తుండటంతో, రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లు బలహీన పడుతున్నాయి. చిన్నపాటి గాలివానలకే ఈ చెట్లు రోడ్డుపై కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇది పర్యావరణానికే కాకుండా ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారింది.రోడ్డు మార్జిన్లను ఆక్రమిస్తూ, మట్టిని తరలిస్తున్న వారిపై ఆర్&బి (R&B) మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణి



కులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించి, రోడ్డు పక్కన మళ్లీ మట్టిని నింపి రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మానవ మేధస్సును పెంచే సాధనాలు పుస్తకాలు

**ఖమ్మం, నేటి శుభోదయ :**
మానవ మేధస్సును పెంచే సాధనాలు పుస్తకాలని, పుస్తకపఠనం వ్యక్తుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో గురువారం 'గ్రంథపఠనం వల్ల ప్రయోజనాలు 'అంశంపై ఏర్పాటు చేసిన విద్యాసదస్సు లో విశిష్టవక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి స్నేహితుడని, పుస్తకపఠనం వల్ల లోకజ్ఞానం పెరుగుతుందని, చరిత్ర, సంస్కృతి, రాజనీతి, విజ్ఞాన శాస్త్రాలు వంటి వివిధ అంశాలపై మంచి అవగాహన ఏర్పడుతుందని, ఇది మెదడు కు వ్యాయామాన్ని కలిగించి జ్ఞాపకశక్తి పెంపొందిస్తుందని అన్నారు. చదవడం వల్ల విద్యార్థులకు కొత్త పదాలు వాటి అర్థాలు తెలుస్తాయని తద్వారా భాషా, భాషణ, వ్యక్తీకరణ నైపుణ్యం సృజనాత్మకత పెరుగుతాయని స్పష్టంచేశారు. ఒక మంచి పుస్తకం ఒత్తిడి తగ్గిస్తుంది. వివిధ విషయాలపై విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. మహనీయుల జీవితచరిత్ర, నైతిక విలువలు పెంపొందించే కథలు చదవడంవల్ల మంచిచెడు విచక్షణ, సమాజం పట్ల బాధ్యత, ఇతరులపట్ల సానుభూతి అలవడుతోందని, ఇది వ్యక్తిని ఉత్తమ పౌరుడిగా తీర్చి దిద్దటానికి సహకరిస్తుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రంధపఠనం ఒక వ్యక్తి యొక్క సంపూర్ణ వికాసానికి మార్గం సుగమం చేస్తుందని, విద్యార్థులు తమ జీవితంలో ఈ అలవాటును పెంపొందింపజేసుకుని పరిపూర్ణ మానవులుగా, సత్పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## విపత్తులపై అవగాహన కార్యక్రమం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలోని 29వ డివిజన్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో మున్నేరు నది ఒడ్డు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు విపత్తులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ డిఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) టీమ్ కమాండర్ బ్రిటన్ సింగ్, కోఆర్డినేటర్ సందీప్ తో పాటు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం పాల్గొని, వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత ప్రాంతాలకు తరలింపు విధానం, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలు, రక్షణ మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా మున్నేరు పరిసర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వరదల సమయంలో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జి. అనిల్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక, డిప్యూటీ ఇంజనీర్ నరేందర్, ఏఈ ఫణికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## మందడపు స్వరాజ్యంకు ఘన నివాళి అర్పించిన మున్నూరు కాపు సంఘం నేతలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల రాపర్తి నగర్ వాస్తవ్యులు మందడపు స్వరాజ్యం బుధవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలియగానే మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, ప్రముఖ మున్నూరుకాపు నాయకులు పొదిల రవి కుమార్, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, మేడి పవన్, కూల్ హోం ప్రసాద్, మేడి నర్సింహారావు,మేడి వెంకటనారాయణ,కందుల ఫణి తదితర ప్రముఖులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు స్వర్గీయ స్వరాజ్యం కుమారుడు–కోడలు మందడపు శ్రీనివాసరావు, శైలజ, మనవళ్లు, మనవరాళ్లు డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ గీతామాధురిలను పరామర్శించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. స్వరాజ్యం మృతి పట్ల తమ సంతాపాన్ని వెలిబుచ్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు సహకరించాలి

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్.**



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సర్ కట్రియాలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన స్త్రీ పురుషులందరూ తమ పూర్తి వివరాలను సర్ ఫామ్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేసి సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తప్పనిసరన్నారు. ఫోటోకు కలిగిన ప్రతి ఒక్కరు సార్ ప్రక్రియలో పాల్గొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ మల్లీశ్వరి, శివకుమార్, మల్లేశం, చింతా ఆనంద్, మురళి గౌడ్, ఆదర్శ్ కుమార్, ఆకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని / పెద్దపల్లి, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జీరో నమోదు, 15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.... ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నిబంధనలు పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా "ఆన్ డ్యూటీ" నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబంపై కక్షసాధింపు చర్యలు



**వికారాబాద్, నేటి శుభోదయ :** ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబంపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయని డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సతీమణి లక్ష్మీభాయిని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి తొలగించి, కోఆపరేషన్ శాఖలో అప్రాధాన్య పోస్టుకు బదిలీ చేయడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వం ఈరోజు ఉదయం తక్షణమే జారీ చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం ఉందని ఆయన విమర్శించారు. లక్ష్మీభాయికి రావాల్సిన ప్రమోషన్‌ను నిలిపివేసి, ఐఏఎస్ హోదాకు వెళ్లకుండా అడ్డుకోవడం కూడా ఇదే కుట్రలో భాగమని అన్నారు.ఇటీవల రిటైర్డ్ అడిషనల్ డీజీపీ అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం భద్రతను తొలగించిందని, వాహన సౌకర్యాన్ని కూడా నిలిపివేయడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోందన్నారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకులపై ఒత్తిడి తెచ్చేందుకు కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మెతుకు ఆనంద్ అన్నారు. ఎన్ని కక్షసాధింపు చర్యలు చేసినా ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఇలాంటి బెదిరింపులు, ఒత్తిళ్లకు భయపడేది ఎవరూ లేరని, ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

## ఎన్ సిసి విద్యార్థులు అగ్నివీర్ కి ఎంపిక

**ఖమ్మం, నేటి శుభోదయ :** స్థానిక ఎస్ ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు ఐదుగురు ఇటీవల ప్రకటించిన అగ్నివీర్ కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ జాకిరుల్లా గురువారం అభినందన పూర్వక ప్రకటనలో తెలిపారు.జోయల్ వెస్లీ నేవీ విభాగంలో, ధీరజ్,అజయ్, వినయ్, గోపిచంద్ ఆర్మీ విభాగం లో ఎంపికయ్యారని తెలిపారు ఎన్ సి సి విద్యార్థులకు యూనిఫాం ఉద్యోగాల్లో ప్రత్యేకమైన రిజర్వేషన్లతో పాటు అదనపు మార్కులు ఉన్నాయని కళాశాల ఎన్ సి సి ఏఎన్ఓ లెఫ్టినెంట్ డా. ఓంకార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు తోపాటు ఎన్ సి సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పంకజ్ విద్యార్థులను అభినందించారు.భారత సైన్యంలో గొప్ప అవకాశంగా భావించాలని తెలిపారు.



Joyal Wesley



A.Dheeraj



A. Ajay



B.Gopichand



G.Vinay

## సర్ -2026 ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్ –2026 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఫారాల పంపిణీ పూర్తిస్థాయిలో జరిగిందా, ఎక్కడైనా పెండింగ్ ఉందా అనే విషయాలను సంబంధిత ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఫారాల సేకరణ ప్రక్రియను పరిశీలించి, మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకటి సిద్ధంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే సేకరించిన ఫారాలు పూర్తిగా నింపబడినాయా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని, యాప్‌లో వివరాలను ఎలా అప్లోడ్ చేస్తున్నారో, అధికారులను అడిగి తెలుసుకున్నారు.యాప్‌లో వివరాలను నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా




అత్యంత జాగ్రత్తతో పనిచేయాలని, ఏఈఆర్ఓ లు, సూపర్వైజర్లు, బిఎల్ఓ లు సమన్వయంతో కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సూచించారు.

## ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**: ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం నేటి శుభోదయ :** వానాకాలం–2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు. 2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు.రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు



మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పీఆర్సీ వెంటనే అమలు చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు**

**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పీ ఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2023 జూలై నుంచి అమలు కావలసిన నూతన పి ఆర్సీ పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనటం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని, 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు . పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేట్ చేస్తూ పదోన్నతి కల్పించాలన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టి ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని




కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు వి. శ్రీదేవి,కోశాధికారి బి. నరసింహారావు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, మండల నాయకులు బి.రవికుమార్, జి.శైలజ,ఏ.కృష్ణ బి. లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కి విశేష స్పందన - నూతి

**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అద్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపి, షుగర్ టెస్ట్ లు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అందులో భాగంగా స్వయంగా దరఖాస్తులు స్వీకరించానని ప్రజా శ్రేయస్సు కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అదే విధంగా జిల్లాలోని ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అద్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపి షుగర్ టెస్ట్ లు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాబోవు రోజులలో పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్



టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సీనియర్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు,కమర్తపు మురళి, రుద్రగాని ఉపేందర్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్, బచ్చలకూర నాగరాజు,కొట్టే రాజశేఖర్,గొల్లపూడి వీరయ్య, బండి మాధవరావు, దామా స్వరూప,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, ఏలూరి రవికుమార్, జెర్రిపోతుల అంజనీ కుమార్, ఆజ్గర్, ఫరీద్ ఖాద్రి,సుగుణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ,శ్రీలత, శివ నాయక్, బండి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల ఇన్చార్జిలుగా మల్లెల అజయ్ కుమార్, రాయల రామారావు ల నియామకం

**: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** సర్ కార్యక్రమంలో భాగంగా మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలకు ఇన్ చార్జులను నియమించామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ గావించుటకు మధిర నియోజకవర్గ ఇంచార్జిగా మల్లెల అజయ్ కుమార్ ను, అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్ సూచన మేరకు రాయల రామారావును నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# సదాశివపేట రోటరీ క్లబ్ సేవలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట రోటరీ క్లబ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే. ప్రత్యేకమైన కార్యక్రమాలు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని అవార్డ్స్ సాధించింది అని క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త గారు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి మంచి సేవ కార్యక్రమాలను చేసిన రోటరీ క్లబ్ కి ఇచ్చే అవార్డ్స్ కార్యక్రమం శోభితం 2025-26 నిన్న సాయంత్రం హైదరాబాద్ లో జరిగింది . ఇందులో సదాశివపేట రోటరీ క్లబ్ ఒక బంగారు పథకము నాలుగు వెండి పథకాలతో పాటు కాకతీయ రీజన్ లో నూతనంగా ఏర్పడ్డ క్లబ్బుల ప్రదర్శన ఆధారంగా రెండవ స్థానంలో నిలిచింది. ఇంత తక్కువ పీరియడ్ రాష్ట్రస్థాయిలో ఈ విధంగా గుర్తింపు రావడం తమకు గర్వంగా ఉందని సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త గారు తెలిపారు. క్లబ్ ఎలక్టెడ్ కార్యదర్శి మఠం రాచన్న గారు మాట్లాడుతూ ఈ. సంవత్సర కాలంలోచేసిన పనుల గురించి తెలుపుతూ మొదటగా మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించామని అందులో 200 కి పైన స్క్రీనింగ్ జరిగాయని, దానికోసం హైద్రాబాద్ నుండి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కుండిన క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం పిసుకువచ్చి అందరికీ స్క్రీనింగ్ చేశామని తెలిపారు. ఇదే కాకుండా హెల్త్ క్యాంప్, కాలేజీ విద్యార్థులు చెడు అలవాట్ల కు బానిసలు కాకుండా ఉండడానికి వారికి అవేర్ నెస్ కోసం నిపుణులతో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వీటితో పాటు విద్యార్థులు ఇంటర్ తరువాత ఏ దారిలో వెళ్ళాలి , ఏది చదివితే మంచి ఉపాధి అవకాశాలు వస్తాయి అనే విషయంలో పారిశ్రామిక వేత్తలతో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఈ ఎన్ టి స్క్రీనింగ్ కార్యక్రమము 100కుగా విద్యార్థులకు చేయడం జరిగింది. మన ప్రాంతంలో అతి పెద్ద కర్మాగారం అయిన మహీంద్రా కంపెనీ లో ఉద్యోగాల కోసం జాబ్ మేళాని నిర్వహించి సదాశివపేట మండలం లోని కొందరికి ఉపాధి కల్పించడం జరిగింది అని తెలిపారు.వీటితోపాటు సేవా దృక్పథంతో నడపబడుతున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలకి మొయినాబాద్ క్లబ్ వారి సహకారంతో నూతన అంతస్తు నిర్మించి ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అలాగే ఈ చిన్న క్లబ్ ఇలాంటి అద్భుత కార్యక్రమాలు. చేయడానికి రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు ఓడల రాజశేఖర్ గారు ఎంతో కృషి చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే క్లబ్ ఇంత విజయవంతంగా నిర్వహించడానికి క్లబ్ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ కుమార్ భూష గారు కోశాధికారి ముద్ర వేణు గారుడైరెక్టర్స్ సుధీర్ గారు చిల మల్లన్న గారు దిడ్డికే వినోద్ గారు మామిడి చంద్రశేఖర్ గారు మామిడి మాలతి గారు డాక్టర్ రామకృష్ణారెడ్డి గారు తంగడపల్లి లక్ష్మణ్ గారు శరత్ చంద్ర గారు చిలుకూరి నరేందర్ గారు శ్రీమతి అన్నపూర్ణ గారు బలరాం రాజు గారు. మా చిట్టి ప్రవీణ్ గారు బచ్చు సత్యనారాయణ గారు మధుసూదన్ వై నాగరాజు గౌడ్ గారు పాల్గొన్నారు

# పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..




**సంగారెడ్డి, నేటి శుభోదయ :** పంకజ్, ఐపీఎస్. తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డీజీపీ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణకు సమగ్ర సేవలు అందించడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి స్టేక్‌హోల్డర్స్ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో బాధితులకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించడంతో పాటు, బాధితులు మళ్లీ మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రీ-విక్టిమైజేషన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బాధితులకు అవసరమైన ట్రామా హీలింగ్, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వివిధ శాఖలు నిర్వహిస్తున్న సేవలు పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు మరింత సమర్థవంతంగా చేరేలా పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భరోసా సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్‌ను నియమించాల్సిన అవసరం, వైద్య పరీక్షల నివేదికల నాణ్యతను మెరుగుపరచడం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలను భరోసా సెంటర్‌లో నిర్వహించే ప్రతిపాదన, విక్టిమ్ కాంపెన్సేషన్ పెండింగ్ కేసుల పురోగతి, చదువు మధ్యలో మానేసిన బాధిత బాలికలకు ఎలాంటి వివక్ష లేకుండా తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. మాట్లాడుతూ, పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల ప్రతినిధులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించి, పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు విలువైన సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే బాధితులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో డి.ఎల్.ఎస్.ఏ సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎం అండ్‌హెచ్‌వో) డా. లలిత కుమారి, వైద్య అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్మన్ రాజా రెడ్డి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సూర్ రెడ్డి, సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) లలిత కుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) జ్యోతి, డీఎస్పీలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ పి. దేవలక్ష్మి , భరోసా సెంటర్ సిబ్బంది, పోలీసు అధికారులు మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ



**వికారాబాద్, నేటి శుభోదయ :** కామారెడ్డిగూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఈరోజు ప్రారంభించారు. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పిస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పి. మల్లేశం, గ్రామ సర్పంచ్ శంకరమ్మ, కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యుడు గోవర్ధన్ రెడ్డి, దుర్గయ్య, అత్తెల్లి మాజీ సర్పంచ్ మోహన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచండి ప్రాణాలను నిలుపుకోండి



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట మండలంలోని ఆరు గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలకు సర్పంచ్ నాయకోటి లావణ్య మధు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలను పెంచినట్లయితే సకల జీవరాసులు ప్రాణాలతో ఉంటాయని,మొక్కల ద్వారా సకల జీవరాసులకు ప్రాణవాయువు లభిస్తుందన్నారు.మొక్కల ద్వారా సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ్యాదరి విటల్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు టేకురి అంజయ్య, మన్నే నాగేష్, రవి, భాగ్యలక్ష్మి , భరతమ్మ, బాలయ్య, భరత్, రమేష్, పద్మ, లక్ష్మణ్, లక్ష్మి , గ్రామ పెద్దలు ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావుకు నివాళి - ఎర్ర యాకన్న



**కూకట్పల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారుడు, సినీ నిర్మాత దివంగత గొట్టిముక్కల పద్మారావు దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.గురువారం కూకట్పల్లి డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్‌లో ఉన్న గొట్టిముక్కల పద్మారావు స్వగృహానికి వెళ్లిన ఎర్ర యాకన్న, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పద్మారావు తెలంగాణ ఉద్యమానికి, సినీ రంగానికి అందించిన సేవలను స్మరించుకుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు అనిల్ కుమార్, శివరామ్ తదితరులు పాల్గొని గొట్టిముక్కల పద్మారావుకు నివాళులు అర్పించారు.

# బీఎల్ఓలకు అవగాహన కార్యక్రమం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ రూరల్ ధర్పల్లి లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం (జూలై 2, 2026) నాడు బీఎల్ఓలు, వాలంటీర్లకు ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నింపేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది ఎన్యూమరేషన్ ఫారాలను ఏ విధంగా నింపాలి, దానికి అవసరమైన పత్రాల పరిశీలన ఎలా చేయాలనే విషయాలపై దిశానిర్దేశం చేశారు. అలాగే ఓటరు వివరాల నమోదు, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు చిరునామా మార్పులు వంటి తదితర ముఖ్యమైన అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు.

# రాష్ట్ర స్థాయి అత్య పత్య పోటీలకు వెల్జాల్ విద్యార్థుల ఎంపిక

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** హైదరాబాద్ కాటేదన్ లో జూన్ 30న రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ అత్యపత్య బాల,బాలికల జట్టు ఎంపికలు మంగళవారం కాటేదాన్‌లోని పాయనీర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎంపికల్లో తలకొండపల్లి మండలం వెల్జాల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చందు,అభిలాష్, సాత్విక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన వారు ఈ నెల 10 నుంచి 12 వరకు గచ్చిబౌలిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం,ప్రభాకర్, మరియు పాఠశాల పీ.డీ పరమేష్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నసీమ్ సుల్తాన,మరియు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# ఆయిల్ ఫామ్ పంటలకు పెద్ద ఎత్తున రాయితీలు

## - జిల్లా కలెక్టర్ దివాకర్



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ తోటలకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ అన్నారు. ఏన్కూర్ మండల పరిధిలోని గార్లదు గ్రామ చెందిన రైతు కట్టా హరినాథ్ బాబు ఆయిల్ ఫామ్ తోటను కలెక్టర్ సందర్శించారు. రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అంతర్ పంటలు వేసుకోవడానికి రాయితీ నాలుగేళ్ల పాటు కల్పిస్తూ , డ్రిప్ సౌకర్యం ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు అనుభవాన్ని తెలియజేస్తూ... ఎకరానికి ఖర్చు బోను 80 వేల నికర ఆదాయం వచ్చింది, తనకున్న 8 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఉద్యాన అధికారి ఆకుల వేణు రైతుల కు కల్పిస్తున్న రాయితీ వివరాలను వివరించారు. రైతులకు ఆయిల్ పంప్ సాగు వైపు మళ్లించాలని ఉద్యాన అధికారి వేణు ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. మండల తాహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, గోద్రెజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక కర్షకుల అభ్యున్నతి కోసం ఏకగ్రీవంగా ఎన్నిక - ఏఐటియుసి



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 58 డివిజన్ లో నివసిస్తున్న మందడపు శ్రీనివాసరావు కు మాతృ వియోగం కలిగింది. విద్యుత్ శాఖ కు చెందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేత మందడపు శ్రీనివాస రావు మాతృమూర్తి మందడపు స్వరాజ్యం (82) ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఖమ్మం లో గల ఓ ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చికిత్స అందించారు. ఆమె ఆరోగ్యం మెరుగు పగక పోగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆమె భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియలు ఖమ్మం నగరంలో హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె మృతి పట్ల బంధువులు, స్నేహితులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుమారుడు శ్రీనివాస్ రావు కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కలెక్టరేట్ ఎదుటే మురుగునీటి మయం.. గ్రీన్ ఫీల్డ్ కాలనీ వాసుల ఆవేదన





**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రీన్ ఫీల్డ్ కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్య తీవ్రంగా మారింది. డ్రైనేజీ నుంచి బయటకు వస్తున్న మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో కాలనీవాసులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ అనేక మంది అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ సమస్యపై స్పందన లేకపోవడం స్థానికుల్లో అసంతృప్తికి దారితీస్తోంది.ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, కాలనీ ప్రజలు ఈ మురుగునీటిని దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇలాంటి డ్రైనేజీ లీకేజీలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా వర్షాకాలానికి ముందు మున్సిపల్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించడం, కాల్వలను శుభ్రపరచడం, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు చేపడతారు. అయితే గ్రీన్ ఫీల్డ్ కాలనీలో మాత్రం సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో డయేరియా, టైఫాయిడ్, కలరా, చర్మవ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా దుర్వాసన వల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యను తాత్కాలికంగా శుభ్రపరచడం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీ లీకేజీని వెంటనే మరమ్మతు చేయాలని, కనీసం రోడ్డుపైకి నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గంలో మళ్లించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ ! భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఫైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇతర ముఖ్యులు మహాసభకు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో నేడు తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న సంఘం తనదేనని అన్నారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిక్, జిల్లా కోశాధికారి మసూద్, ఇతర ముఖ్యులు సిద్దన్న పాటిల్, శ్రీనాథ్ ,బసవరాజ్ , హాజీ, వెంకటరెడ్డి, మల్లేశం, ఉల్లిగడ్డల శివకుమార్భాసిత్ ,అన్వర్, మతీన్,విల్సన్, ఈశ్వర్ చవాన్, లక్ష్మణ్,సంగమేశ్వర్ , ప్రభాకర్, నజీర్,అంజయ్య, రమేష్ గౌడ్ ,వెంకటేష్, రవీందర్, సత్తార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ పంచాయతీలో మంత్రి తనయుడి మితి మీరిన జోక్యం





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల శ్రీనివాస నగర్ పరిధిలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎదురుగా ఉన్న పరిశ్రమ పేరుతో ఉన్న ఫరం ఆస్థిని ఒక్కరికే ఎలా సొంతం అవుతుంది అనే అనుమానం కలగమానదు. ఆయన మాజీ కౌన్సిలర్ అనైంత మాత్రాన ఉమ్మడి ఆస్థిని తనకే చెందేలా సివిల్ పంచాయతీ చేయడం ఎంతా వరకు సబబు అని మిగితా భాగస్వామ్యంతో ఉన్న వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ పంచాయతీలో ఉన్న ఆస్థిని ఉమ్మడిగా అమ్మడం లేదా అందరి సమక్షంలో ధర నిర్ణయించి తీసుకోవడం జరగాలి కానీ అలా కాకుండా తమకు అనుకూలంగా ఉన్న ఒకరికే చెందేలా ఓ సీనియర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో సివిల్ పంచాయతీని ఆ మంత్రి తనయుడు నిర్వహించడం పట్ల తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇదేమిటి అని మిగితా భాగస్వామ్యంతో ఉన్న వారు సైతం ఏమి మాట్లాడలేని పరిస్థితి నెలకొంది అని లబోదిబోమంటున్నారు. ఈ ఫరం పేరుతో ఉన్న ఆస్థిని కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్న మాజీ కౌన్సిలర్ కి వత్తాసు పలకడం వెనుక పలు రకాల అనుమానాలకు తావు ఇస్తోంది. ఈ పంచాయతీలో టిడిపి నాయకులతో పాటు మంత్రి తనయుడు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ పంచాయతీలో జరుగుతున్న అంశాలను పరిగణనలోకి తీసుకుంటే విడ దీసి పాలన చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఈ పంచాయతీ పలువురు అతిగా జోక్యం చేసుకుంటూ ముందుకు వెళ్ళితే తీవ్ర పరిణామాలు చవి చూసే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు ఫరం పేరుతో ఉన్న ఆస్థికి సంబంధించిన భూమిలో ఓ కౌన్సిలర్ తనకు ఉన్న బలాన్ని ఉపయోగించి షాపింగ్ పేరుతో పదికి పైగా గదుల నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ నిర్మాణంకు సంబంధించి ఖమ్మం కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేయడం కూడా పెద్ద తప్పిదం అని చెప్పక తప్పదు. ఈ ఫరం పేరుతో ఉన్న ఆస్తి విషయం పరిధికి మించి పలువురు జోక్యం చేసుకోవడం వల్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భూమి విషయంలో రాజకీయ పార్టీల నేతలు, మంత్రి తనయుడి జోక్యం కారణంగా వారంతా అభాసు పాలవడం చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా ఫరం పేరుతో ఉన్న ఆస్తికి సంబంధించిన వ్యక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్ళాలని ఆ స్థలం భాగస్వామ్యంలో ఉన్న పలువురు తమ నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని పంచాయతీ చేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ఖమ్మం నగర పాలక సంస్థ కు ఆ నిర్మాణం ఏ పేరుతో చేస్తున్నారు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## ఉద్యోగ విరమణ పొందిన వెంకన్నను సన్మానించిన సిపిఎం నాయకులు

**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండలంలో హెడ్ కానిస్టేబుల్ గా రైటర్ గా ప్రజలకు సేవలు అందించి ప్రజలల్లో తలలో నాలుక లాగా ఉండి సేవలందించారని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను కొనియాడారు పోలీస్ గా ఉన్న ప్రజలతో ఎంతో చనువుగా సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి తిరుమలాయపాలెం మండలంలో రిటైర్ కావటం మంచి పరిణామం అని ఏనాడు ప్రజలకు హాని చేయలేదని ఆయన అన్నారు ఈ యొక్క సందర్భంగా శాలువతో సన్మానించడం జరిగింది యొక్క కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, బొజ్జ ముత్తయ్య, కొమ్ము వెంకన్న, నేలమరి ఉప్పలయ్య, బి రాములు , చీమ భూపాల, జోగుపత్తి హరీష్ ప్రసాద్, చీమభిక్షం, తదితరులు పాల్గొన్నారు



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

**హైదరాబాద్, నేటి శుభోదయ :**
క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రతి పేద కుటుంబానికి ఇల్లు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.




పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## దొడ్డా వరప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**వైరా, నేటి శుభోదయ :**
వైరా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెబ్బవరం లో దొడ్డ వరప్రసాద్ పదవీ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , ఖమ్మం జిల్లా సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, డిసీసీ చైర్మన్ నూతి సత్యనారాయణ, ఏంఈఓ చావా శ్రీనివాస రావు హాజరయ్యారు, ఈ సందర్భంగా దొడ్డ వరప్రసాద్ రావు, ప్రమీల రాణి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దొడ్డ వరప్రసాద్ సుదీర్ఘకాలం పాటు విద్యాశాఖలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఆయన సేవలు ఎంతో అభినందనీయం. ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందినప్పటికీ, భవిష్యత్తులో కూడా వారు సమాజానికి తమ వంతు సేవలు అందిస్తూ, శేషజీవితాన్ని ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నాను." అని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్ట లేనిదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

### : మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

**వైరా, నేటి శుభోదయ :**
వైరా పట్టణంలో పందుల సంచారం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, మున్సిపాలిటీ తరఫున పందుల యజమానులకు హెచ్చరికలు జారీ చేయగా, వారు తమ పందులను పట్టణ పరిధి నుండి తీసుకెళ్లారని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ తెలిపారు . ఈ సమస్యపై వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావునుఅభినందించారు ప్రజలందరూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వైరా పట్టణ నిర్మాణంలో మున్సిపాలిటీకి సహకరించాలని ప్రజలను కోరారు నా దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తద్వారా ఫలితం సాధించవచ్చునని ఆమె పేర్కొన్నారు వర్షాకాల సీజన్లో ప్రజల అప్రమత్తంగా ఉండి తడి చెత్త పొడి చెత్తను మున్సిపాలిటీ ట్రాక్టర్లోని వెయ్యాలని ప్రజలకు సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి పౌరుడు గమనించాలని చంద్రకళ తెలిపారు కొన్ని వార్డులలో వర్షాల వలన డ్రైనేజీల్లో మట్టి పేరుకుపోయి ఉందని దృష్టికి వచ్చిందని వాటన్నిటిని కూడా మున్సిపాలిటీ సిబ్బంది తొలగిస్తారని ఆమె తెలిపారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాగరాజు



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో రావిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుంతరమోని నాగార్జున–సరళా దేవి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్రిపోతుల అంజని,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ నాయక్,గ్రామ పెద్దలు గొలుసు రామయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాసరెడ్డిని గురువారం వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీసే స్టేషన్ లో ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వాముల్యు కావాలని సూచించారు. ఆయన ను కలిసిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ కమిటి వేదిక ప్రతినిధులు షేక్ సత్తార్, సైదా, షేక్ ఖాసింసాహెబ్, షేక్ ఇమామ్, బలీడ్, బాజాపాషా. పెంటు సాహెబ్. ఇస్మాయిల్ ఉన్నారు. అదే విధంగా కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు కొమ్మ్మారి నరేష్, కైలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
మండలం లోని మండ్రాజుపల్లి శ్రీసీతారామచంద్రాస్వామి దేవాలయం లో గురువారం ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో మహాకుంబాభిషేకం, శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను చేశారు. భక్తులు తెల్లవారు జామునుంచే పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హజరైన రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహాణ కమిటి వీరిని ఘనంగా సన్మానించారు. భద్రయ్య, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య. గ్రామ పెద్దలు వజ్జా శ్రీనివాసరావు, తుమ్మా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# తలకొండపల్లి నుంచి కల్వకుర్తి విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర ముగింపు సందర్భంగా గురువారం కల్వకుర్తి పట్టణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.కల్వకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే ఈ విజయోత్సవ సభకు తలకొండపల్లి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఈ భారీ బహిరంగ సభ కొనసాగుతోంది. ఈ 'చలో కల్వకుర్తి' కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా, భారీ కాన్వాయ్‌లతో తరలివెళ్లడంతో స్థానికంగా కోలాహలం నెలకొంది

# మండల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోవాలి - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## - తలకొండపల్లిలో జూలై 4 నుంచి 12 వరకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి పట్టణంలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లోజూలై 4వ తేదీ నుంచి జూలై 12వ తేదీ వరకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాలుగా మండలాల వారీగా ఇప్పటికే నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన విశేష ఆదరణతో ఇప్పుడు ఐదో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తలకొండపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో చెన్నె శంకర నేత్రాలయంకు చెందిన నిపుణులైన నేత్ర వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి పూర్తిగా ఉచిత కంటి శుక్లాల (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు అందిస్తారని పేర్కొన్నారు.అలాగే అవసరమైన వైద్య సలహాలు, చికిత్సలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

క్యాంప్ ఉచిత కంటి పరీక్షల తేదీలు:

జూలై 04 శనివారం నుండిజూలై 10 శుక్రవారం వరకు

ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ల తేదీలు

జూలై 07 మంగళవారం నుండి జూలై 12 ఆదివారం వరకు

తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు,ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని




తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు,

# పోలీస్ శాఖలో 20వేల పోస్టులకు నోటిఫికేషన్స్ వేయాలి

## - ఉద్యోగాల భర్తీకై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం--డివైఎఫ్ఐ




**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులకై నోటిఫికేషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నిటికీ నోటిఫికెషన్స్ వేసి భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం ఇబ్రహీంపట్నం ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్లో 20 వేల ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయానా రాష్ట్ర గత డిజిపి, ప్రస్తుత డీజీపీ లు పలు మార్లు ప్రకటించారు. ఖాళీగా ఉన్న పోస్టులుకు నోటిఫికేషన్లు వెయ్యకుండా కేవలం 5వేల పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించడంతో పోలీస్ ఉద్యోగాలకై ప్రిపేర్ అవుతున్న యువత తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు రిక్రూట్మెంట్ లేకపోవడంతో అభ్యర్థులు కోచింగ్ సెంటర్స్ లో కోచింగ్లు తీసుకుంటూ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల పోస్టులను భర్తీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యుగుల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, జిల్లా నాయకులు జంగయ్య, శివ శంకర్, మహేష్, భాస్కర్, గిరి పాల్గొన్నారు

# మంథని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్

**మంథని, నేటి శుభోదయ :** మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నీ అకస్మకంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్.రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ నీ అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ



పాలన పాటించాలని అన్నారు. ప్రతి వార్డు లలో తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయల సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల, అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మంథని/పెద్దపల్లి, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాలు (కేజీబీవీలు), ఆదర్శ పాఠశాలలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు విధానాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని వైన్స్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలని తెలిపారు. పెద్ద ,పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలను తరచూ తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో నిర్ధారించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన మార్పులు చేపట్టిన తర్వాత మాత్రమే తిరిగి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. మే 29 తేదీన మంథని మార్కెట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13వ తేదీన గోదావరిఖనిలోని డెస్టినేషన్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రత లోపాలను గుర్తించి రెస్టారెంట్లను మూసి వేయడం జరిగింది, ఆహార భద్రత అధికారుల తనిఖీ తరువాత రెస్టారెంట్లలో పరిశుభ్రమైన నాణ్యతమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టి తిరిగి జూన్ 4వ తేదీన శ్రీ సాయి రెస్టారెంట్, జూన్ 30వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రెస్టారెంట్లు తిరిగి ప్రారంభించడానికి అవస



రమైన అనుమతులు జారీ చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిఆర్డిఓ కాలిందిని, డిఎంహెచ్వో డాక్టర్ పవిత్ర, ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలో చేరిన 34 కుటుంబాలు

**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరు మండలం కుమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలోని పూసగుంపుకి చెందిన 34 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగు దేశం పార్టీలో చేరాయి.చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయా కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి నాయకత్వంపై విశ్వాసంతో ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కలిసి పనిచేస్తామని అన్నారు.టీడీపీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, ప్రజా అభివృద్ధి, గ్రామాల పురోగతి కోసం తెలుగుదేశం పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ ,ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటే



శ్వర్లు,క్లస్టర్ ఇంచార్జ్ ఒబిలీనేని నరసింహారావు,మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు,మహిళా మండల అధ్యక్షురాలు మంగవేణి,యూత్ అధ్యక్షులు రియాజ్ ,కార్యదర్శి జగదీష్,సొసైటీ బ్యాక్ మెంబర్ అణిగి చంద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రాంశెట్టి,రమేష్,స్థానిక ప్రజలు సోడే ముఖేష్,ముచ్చిక రామారావు,ముచ్చిక బుచ్చయ్య పాల్గొన్నారు.

# 'ఎస్ఐఆర్' పేరుతో పౌరుల ఓటు హక్కు తొలగించే కుట్రలను అడ్డుకోవాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)' పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించే కేంద్ర ప్రభుత్వ కుట్రను ప్రజలంతా ఐక్యంగా అడ్డుకోవాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పాత బస్టాండ్ నుండి జడ్పీ సెంటర్ వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్ మాట్లాడారు. వక్తలు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘంపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి, 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది తీవ్రమైన ముప్పు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రజల ఓటు హక్కును బలహీనపరిచే చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాల పేరుతో నిజమైన ఓటర్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని




నిర్వీర్యం చేసే చర్య అని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ , నాగండ్ల దీపక్ చౌదరి, వై విక్రమ్, షేక్ జానీమియా, కమర్తపు మురళి, సౌజన్య, జితేందర్ రెడ్డి, కమర్తపు మురళి, జి. రామయ్య, యర్రా శ్రీనువాసురావు, మెరుగు సత్యనారాయణ, సలాం, సిహెచ్ సీతామహాలక్ష్మి , సాంభశివ రెడ్డి, ఎం ఏ జబ్బర్, ఎస్ కే మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, పుల్లయ్య, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్

- వైరా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం
- విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యకు అనుగుణంగా అన్ని వసతుల కల్పన
- వైరా నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, వైరా, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైరా పట్టణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల నమూనా మ్యాపులు, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండ కూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికా బద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. సామర్థ్యం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ఈ గురుకులాలు అందిస్తాయని అన్నారు.నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వైరా తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

## - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్





**ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అన్నారు. గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఏస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు.భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

## - ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ఖమ్మం, నేటి శుభోదయ :** వానాకాలం–2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు.ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు, పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కల్వకుర్తిలో ప్రజాపాలన ప్రగతి యాత్ర సభ విజయవంతం

## - నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, నేటి శుభోదయ :** కల్వకుర్తిలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి యాత్ర – మహనీయుల జ్ఞాన చైతన్య బస్ టూర్ విజయోత్సవ బహిరంగ సభ"ను ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.ఈ కార్యక్రమానికి విచ్చేసి సభను విజయవంతం చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మీడియా ప్రతినిధులు,అభిమానులు మరియు వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.మీ అందరి సహకారం, అంకితభావం మరియు విశ్వాసమే ఈ విజయానికి కారణం. ఇదే ఉత్సాహం, ఇదే ఐక్యతతో ప్రజాసేవలో ముందుకు సాగుదాం.మరొక్కసారి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.తెలియజేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# వందశాతం సబ్సిడీపై అధిక దిగుబడి పత్తి విత్తనాల పంపిణీ

## - మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి





**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండలం: రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచడం, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో అమలు చేస్తున్న కప్పాస్ కాంతి పథకం కింద తిరుమలాయపాలెం మండల రైతు వేదికలో రైతులకు 100 శాతం సబ్సిడీపై అధిక ఉత్పాదక పత్తి విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో పత్తి సాగు చేపట్టాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి, సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు.పథకం ద్వారా అర్హులైన రైతులకు పూర్తిగా ఉచితంగా పత్తి విత్తనాలను అందిస్తున్నామని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంట నిర్వహణ చేపట్టాలని కోరారు. రైతులు పంటలో సమతుల్య ఎరువుల వినియోగం, సమయానికి కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతు వేదిక సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి, మేడిద పల్లి గ్రామ సర్పంచ్ మోర అనిల్ రెడ్డి, తిరుమలాయపాలెం సర్పంచ్ ధరావత్ సుజాత నరసింహారావు, మండల ఏఈవోలు, రైతులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**మంథని / పెద్దపల్లి, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా 108 కో– ఆర్డినేటర్ జంపాల కుమార స్వామి, మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంథని 108 అంబులెన్స్ ను తనికి చేయడం జరిగినది. గత కొద్దిరోజులుగా మంథని డివిజన్లో అందిస్తున్న వైద్య సేవలను, వైద్య పరికరాలు , ఔషధాలు పనితీరు, పలు రికార్డులను, వాహన స్థితిగతులను పరిశీలించి సంతృప్తి చెందారు ఎమర్జెన్సీ కేస్ వచ్చిన వెంటనే స్పందించి, సమయస్ఫూర్తి పాటించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు గానీ, గర్భిణీలను ప్రసవ సమయంలో, వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో వాతావరణంలో వస్తున్న పెను మార్పులు, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. 108 సేవలు ప్రజలు అన్ని రకాల ఎమర్జెన్సీలు అంబులెన్స్లో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో , 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సుమన్, పైలట్ మల్లేష్ లు , పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు క్రిడా సామాగ్రి అందజేత



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు కొత్త క్రీడా సామాగ్రిని అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచేలా చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచరిత, షాహీన్, వార్డు సభ్యులు పల్లెమోని కళమ్మ, డోలా శంకర్, గ్రామ యువకులు మల్లేష్ యాదవ్, నవీన్, శ్రీకాంత్, రాజు, శ్రీశైలం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యా రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ సర్పంచ్ చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థులు అభినందించారు.

# ఓటర్ జాబితాలో సంపూర్ణమైన తనిఖీ

## - గ్రామ సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం తాసిల్దార్ అయ్యప్ప. గురువారం యాచారం మండలం గున్ గల్ గ్రామంలో 53,54,55 బూత్ లలో సర్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో అయ్యప్ప, సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్,పంచాయతీ సెక్రటరీ శోభరాణి, గ్రామ రెవిన్యూ అధికారి లక్ష్మణ్, గిరామోని రవీందర్,వార్డ్ సభ్యులు మధుసూదన్,సాయి కుమార్,గొట్టం మహేష్,సత్యనారాయణ రెడ్డి,రాజాక్, అశ్వల శోభ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభిషేకాలు అంటిరి.. ఆగం జేస్తిరి



**షాద్నగర్, నేటి శుభోదయ :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ను రద్దు చేస్తున్నామని చెప్పిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీతో ఉధృతమైన ఆందోళనలను విరమించి ఊపిరి తీసుకుంటున్న వేళ ప్రభుత్వం దీనిపై జీవోను అధికారికంగా విడుదల చేసి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చి పెట్టిందని, ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ జీవోను ఎంత మాత్రం ప్రజలు సహించబోరని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ హెచ్చరిక జారీ చేశారు. గురువారం మీడియాలో వచ్చిన కథనాలపై సత్యనారాయణ స్పందించారు. జీవో జారీ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే ఊర్లన్నీ ఏకమై రాజకీయాల్లో కతీతంగా ఆందోళన చేపట్టి పాదయాత్ర ద్వారా జిల్లా కలెక్టర్ ను కలిసి తమగోడు విన్నవించామని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చి డంపింగ్ యార్డ్ ఎట్టి పరిస్థితుల్లో రాదని చెప్పడంతో ఆందోళనలు విరమించామని, తీరా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ జీవో విడుదల కావడం సబబు కాదని సత్యనారాయణ పేర్కొన్నారు. ఓవైపు జవహర్ నగర్ ప్రజలు ఎలా నాశనం అవుతున్నారు ఇప్పుడు అదే మాదిరిగా సిద్ధాపూర్ తోపాటు 20 నుండి 30 గ్రామాల వరకు దీని బారిన పడి నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని సత్యనారాయణ పేర్కొన్నారు.

### ముందు నుంచే మాకు అనుమానం

సిద్ధాపూర్‌లో 4 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన డంపింగ్ యార్డును 86 ఎకరాల్లో రూ.86 కోట్లతో ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ అన్ని అనుమతులు తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తాము గతంలో అనుమానాలు వ్యక్తం చేశామని తెలిపారు. హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ కంపెనీ పేరిట అనుమతులకు ఓ సంస్థ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకున్నదనీ, ఈ ప్రాజెక్టును మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఫెసిలిటీ విత్‌ఔట్ ల్యాండ్ ఫిల్ పేరిట చేపట్టనున్నట్లు పేర్కొన్నదనీ సత్యనారాయణ గుర్తు చేశారు. ప్రాజెక్టులో భాగంగా 200 టీపీడీ (టన్ పర్ డే) సామర్థ్యం కలిగిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ, 200 టీడీపీ సామర్థ్యంతో ఫుడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, 18 టీపీడీ సామర్థ్యం కలిగిన బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారనీ, చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు 24 మెగావాట్‌ల సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు ప్రాజెక్టు విధి విధానాల్లో పేర్కొన్నారనీ ఆయన పేర్కొన్నారు. చెత్తను రీసైక్లింగ్, రీయూస్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలుస్తున్నదనీ, సేకరించిన 4 వేల మెట్రిక్ టన్నుల చెత్త మొత్తాన్ని ప్రాసెసింగ్ చేసేందుకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తారని తెలిసినప్పటి నుంచి పరిసర ప్రాంతాల్లోని తండాలు, ఇతర గ్రామాల ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారనీ కొద్దిరోజులుగా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నామని ఇక్కడ ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను పడేయొద్దని ప్రభుత్వానికి డిమాండ్ చేశామని తెలిపారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలు సైతం ప్రజలతో పాటు ఆందోళనల్లో పాల్గొన్నారనీ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల గాలి, నేల, భూగర్భ జలాలు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని డంపింగ్ యార్డును ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశామని తెలిపారు.

### ఐటీ భూములనీ కేటాయిస్తే..చెత్త వేస్తారా?

గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సిద్ధాపూర్ భూములను ఐటీ పార్కు కోసం కేటాయించిందనీ సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు పంటలను ఎక్కువగా పండిస్తారనీ ఇందులో కొంత భూమిని కొన్ని ప్రాసెసింగ్ యూనిట్‌ల కోసం కూడా కేటాయించారన్నారు. విలువైన భూములను ప్రజల ప్రయోజనం కోసం వినియోగించాలే తప్ప.. ఈ ప్రాంతాన్ని కలుషితం చేసే చెత్త డంపింగ్ యార్డుకు ఎలా కేటాయిస్తారనీ సత్యనారాయణ తెలిపారు. పైగా ఈ ప్రాంతం నుంచి వర్షపు నీరు పాటు కాలువల ద్వారా హిమాయత్‌సాగర్‌లో కలుస్తాయనీ, అలాంటప్పుడు చత్త డంపింగ్‌యార్డును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఈ నీరు అంతా సాగర్‌లో కలిసి నగరానికి నీరందించే నీరు కలుషితం కాదా? టన్నులకొద్దీ చత్తను తీసుకొచ్చి ఇక్కడ నిల్వ చేస్తే ఇక్కడి ప్రజలు ఎలా జీవనం సాగిస్తారన్నారు. ఈ భూమిని ఈ ప్రాంతంలో చెత్త డంపింగయార్డును నిర్మిస్తే ఒప్పుకునే పరిస్థితి లేదనీ హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు ఆందోళనలపై నీళ్లు చల్లి ఉద్యమాన్ని చల్లచారని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేశారని ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని సత్యనారాయణ పత్రిక ముఖంగా ప్రశ్నించారు..

# సిద్దాపూర్ గ్రామంలో ఎన్యూమరేషన్ పారాల పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**షాద్నగర్, నేటి శుభోదయ :** సిద్ధాపూర్ కొడిచర్ల కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీలో ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సు రివిజన్లో మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి సర్పంచులు బాలు బాసు నాయక్ కుర్ర శాంతి విష్ణు నాయక్ తదితరులు పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట తండా కొడచర్ల తండా కుడిచెర్ల వై.యం తండా జరుగుతున్న ఓటర్ జాబితా స్పెషల్ సమ్మేరి రివిజన్ కార్యాలయంలో భాగముగా సర్పంచులు బాసు నాయక్ కొర్ర శాంతి విష్ణు నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం 6 సేకరించి ఓటరు జాబితాలో నుండి మార్పులు చేర్పులు తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వీఎల్ఓ కి సూచించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన అన్నారు అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని బాధ్యతగా మనందరిపై ఉందని ఎన్ఆర్ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అడ్రస్ మార్పు కనెక్షన్ కోసం ప్రజలు వారం 6 7 8 లను తమకు అందజేయను వచ్చానే తెలిపారు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోద చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఈ బాధ్యత ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కొడిచెర్ల చంద్రశేఖర్ రెడ్డి సిద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్కే కాజా కొడిచర్ల తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు రాము నాయక్ భయం తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత వేగం పెంచాలి

## - ఇబ్రహీంపట్నం డివిజన్ ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని ది ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తట్టి అన్నారం ఆర్కేనగర్ గ్రామంలో ఎస్ఐఆర్ కింద జరుగుతున్న జగనణన ఫారం పంపిణి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జనగణన ప్రక్రియ పురోగతిని అంచనా వేసి పనులు వేగం పెంచాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశాడు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయి ప్రయాత్నాలను మరింత ముమ్మరం చేయాలన్నారు. బీఎల్వోలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అనంతరం తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే పునాది అని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఓటరు జాబితా కచ్చితత్వం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బీఎల్ఓలు చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఫారాలను సకాలంలో పూర్తిచేసి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్,గణేష్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలని
# భారీ నిరసన కార్యక్రమం

## - విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, మేధావుల ఐక్యగళం



**కూకట్పల్లి, నేటి శుభోదయ :** నాంపల్లి ప్రాంగణంలోని తెలుగు విశ్వవిద్యాలయాన్ని యధాతథంగా కొనసాగించాలని కోరుతూ గురువారం రోజు విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, సాహితీ–సాంస్కృతిక వర్గాలకు చెందిన ప్రముఖులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు తదితరులు పాల్గొని ప్రభుత్వం ఇప్పటికే ఆద్యకళకు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించిన మళ్లీ తిరుమలరావు,కోదండరాం ఏ ముఖం పెట్టుకోని తెలుగు విశ్వవిద్యాలయంలో కాలు మోపారని ప్రశ్నించారు. తెలుగు విశ్వవిద్యాలయ స్థలాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఈ విశ్వవిద్యాలయాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణంలోనే కొనసాగాలని, ఇప్పటికే ఆద్యకళ ఆధీనంలో ఉన్న పాత వస్తువులు, సామగ్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన తగిన మ్యూజియంకు తరలించాలని సూచించారు. ఆద్యకళ వారసత్వంపై నిజమైన అభిమానం ఉంటే, ఆ వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యేక మ్యూజియంలో భద్రపరచడం ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో జ్యోతిష్యం, యోగా, బి.డిజైన్, పద్యనాటకం, దూరవిద్యతో పాటు పలు కోర్సుల్లో 2,500 మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, ప్రస్తుతం ఉన్న తరగతి గదులే సరిపోని పరిస్థితి ఉందని వక్తలు పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో మరిన్ని గదులను ఇతర అవసరాలకు కేటాయించడం వల్ల విద్యార్థుల విద్యా కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆద్యకళ ఆధీనంలో ఉన్న గదులను తిరిగి విశ్వవిద్యాలయానికి అప్పగించి, విద్యార్థుల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్నవారు "తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడాలి" "నాంపల్లి ప్రాంగణాన్ని యధాతథంగా కొనసాగించాలి" "విద్యార్థుల హక్కులను పరిరక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆటంకం కలిగించే నిర్ణయాలను పునఃసమీక్షించి, విద్యార్థుల భవిష్యత్తు, తెలుగు భాషా–సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ సత్యనారాయణ



**షాద్నగర్, నేటి శుభోదయ :** ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ సత్యనారాయణ అన్నారు. గురువారం మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ, భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్ఠ మరియు బొడ్రాయి పండుగ మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారు,స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సున్నాల గణేష్,జామకాయల కృష్ణయ్య,మన్నే లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

## - మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



**షాద్నగర్, నేటి శుభోదయ :** ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. గురువారం మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ, భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్ఠ మరియు బొడ్రాయి పండుగ మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారు,స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్ట కుమార్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మధుసూదన రావు,బ్యాంకు సురేష్, ఆలయ కమిటి సభ్యులు, యాదవ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలను అభినందిస్తూ,ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు చేకూరాలని ఆకాంక్షించారు.

# నవాబ్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా
# సామ వెంకట్ రెడ్డి నియామకం



Mobile: 900033366
Phone: 040-2460248
24603718, 2460238
E-mail: bommaamahesh@gmail.com

.NA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

R GOUD M.L.C.

12 May, 2026

ORDER

ultation with Shri DHARA SINGH JADAV, President, Vikarabad District mmittee, the proposals for the appointment of Mandal / Town Chevella Assembly Constituency of Vikarabad District has been immediate effect.

| Name of the Mandal / Town | Name of the President |
|---|---|
| Nawabpet | Shri Sama Venkat Reddy |

erely hope and trust you will strengthen the Congress party by striving every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee



**వికారాబాద్, నేటి శుభోదయ :** నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సామ వెంకట్ రెడ్డి నియమితులైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని, మండల స్థాయిలో కాంగ్రెస్ కార్యకలాపాలు మరింత చురుకుగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సామ వెంకట్ రెడ్డి పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేసే దిశగా ఆయన కృషి కొనసాగాలని ఆకాంక్షించారు.

# గురుకులాల టెండర్ల అవినీతిని బయటపెడతామనే భయంతోనే హరీశ్ రావు అరెస్టు

## - ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** గురుకులాల టెండర్లలో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతిని ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకురావడానికి వెళ్తున్న మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ తన్నీరు హరీశ్ రావుని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం అత్యంత దుర్మార్గమైన, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.ప్రతిపక్షం అవినీతిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసులను అడ్డం పెట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. నిజం చెప్పే వారిని అరెస్టు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన అవినీతిని తానే ఒప్పుకున్నట్టేనని విమర్శించారు.గురుకులాల టెండర్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని కాంగ్రెస్ మంత్రులు గొప్పలు చెప్పి, బహిరంగ చర్చకు సవాల్ విసిరారని, ఆ సవాల్ను హరీశ్ రావు స్వీకరించి ఆధారాలతో గన్పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు బయలుదేరగానే భయంతో వెనక్కి తగ్గి, చివరకు పోలీసులను రంగంలోకి దించి అరెస్టు చేయించడం వారి నైతిక దివాళాకోరుతనానికి నిదర్శనమని చింత ప్రభాకర్ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ మంత్రులకు నిజంగా చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే హరీశ్ రావు చూపిస్తున్న ఆధారాలపై ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని, కానీ ఆధారాలకు సమాధానం చెప్పలేక అరెస్టులతో నోరు మూయించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. “దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లు” కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం ఉందని ఆయన ఎద్దేవా చేశారు.అరెస్టులు, అక్రమ నిర్బంధాలతో బీఆర్ఎస్ నాయకుల పోరాటాన్ని ఆపలేరని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాల పేరుతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ, వేల కోట్ల రూపాయలను బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రజల ముందు పూర్తిస్థాయిలో ఎండగడతామని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయాలని చూసే కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి తెలంగాణ ప్రజలు తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు కు నివాళి - ఎర్ర యాకన్న



**కూకట్పల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై, నివాళులు అర్పించిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న. గురువారం శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ వివేకానంద నగర్ ప్రాంతంలోని ఆయన స్వగృహంలో తెలంగాణ ఉద్యమకారులు, సినీ నిర్మాత, దివంగత గొట్టిముక్కల పద్మారావు చిత్రపటానికి కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు అనిల్ కుమార్, శివ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి నివేదిక యాత్రకు ఘన ముగింపులో మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



**కేశంపేట, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి నివేదిక – జ్ఞాన చైతన్య" బస్సు యాత్ర ముగింపు కార్యక్రమం కల్వకుర్తిలో రాష్ట్ర మంత్రి మల్లు రవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొని కార్యక్రమ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన విశాల శ్రవణ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన బస్సు యాత్ర విజయవంతం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషించిందని అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ఇదే ఉత్సాహంతో ప్రజా సేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నకిలీ పోలీసుల ముసుగులో 12 మంది డెకాయిట్ల అరెస్ట్



**సత్తుపల్లి, నేటి శుభోదయ :** బ్లాక్ మనీని వైట్ మనీగా మారుస్తామని అమాయకులను నమ్మించి నగదు తీసుకురమ్మని చెప్పి అనంతరం పోలీసుల వేషధారణలో బెదిరించి డబ్బు దోచుకునే ముఠాను సత్తుపల్లి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 12 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరులతో సమావేశంలో వివరాలను వెల్లడించారు. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 25న సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలు గంగారం ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు. నిందితులు వివిధ సిమ్ కార్డులతో అమాయకులకు ఫోన్ చేసి తమ వద్ద కోట్ల రూపాయల బ్లాక్ మనీ ఉందని, దానిని వైట్ మనీగా మార్చేందుకు సహకరిస్తే నాలుగు రెట్లు లాభం ఇస్తామని నమ్మించేవారు. బాధితులు నగదు తీసుకుని నిర్ణయించిన ప్రాంతానికి చేరుకున్న తర్వాత ముఠాలోని కొందరు సభ్యులు డమ్మీ కరెన్సీతో వ్యవహారం నడిపిస్తుండగా మరికొందరు పోలీసుల వేషధారణలో అక్కడికి చేరుకుని దొంగనోట్ల కేసు పేరుతో బాధితులను బెదిరించి వారివద్ద ఉన్న నగదును దోచుకుని పరారయ్యేవారు.ఈ ముఠాలో టీజీఎస్‌పీకి చెందిన ఒక కానిస్టేబుల్, ఒక ఆర్ఎస్ఐ కూడా ఉండటం సంచలనంగా మారింది. నిందితుల వద్ద నుంచి రూ.17.60 లక్షల నగదు, రెండు ఇన్నోవా కార్లు, ఒక ఎర్టిగా కారు, ఒక టీవీఎస్ యాక్సెస్ స్కూటీ, 16 సెల్‌ఫోన్లు, రెండు పోలీసు యూనిఫాంలు, ఎస్ఐ, ఆర్ఎస్ఐ యూనిఫాంలు, హ్యాండ్‌కఫ్, పోలీసు రెయిన్‌కోట్లు, భారీ మొత్తంలో డమ్మీ రూ.500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని కల్లూరు ఏసీపీ తెలిపారు.

## పొంతన లేని ధరలు - నష్ట పోతున్న వినియోగదారులు

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల టిడిపి ఆఫీస్ సమీపంలో గల సమీకృత రైతు బజార్లో కూరగాయల పట్టిక లో చూపిన ధరల కంటే ఎక్కువగా అమ్ముతున్నారు. అదే మార్కెట్లో ఒక్కొక్కరు ఒక్కోరేటి విధంగా అమ్ముతున్నారు. కొందరు పట్టిక పై చూపిన రేట్ల ప్రకారం అమ్ముతున్నారు మరి కొందరు ఐదు పది రూపాయలు పెంచి అమ్ముతున్నారు. ఏమంటే ఇప్పుడే వచ్చిన కూరగాయలు తాజావిని చెబుతున్నారు. కొందరు బేరసారాలు ఆడుతున్నారు. ఆయా కూరగాయల డిమాండ్లను బట్టి కొన్ని కూరగాయలకు రేట్లు పెంచుతున్నారు. అక్కడ కూరగాయలు అమ్మే వాళ్ళలో వారికే పోటీ తత్వం ఉండటం వల్ల కొందరు తక్కువగా రేట్ల కు అమ్ముకుంటున్నారు. పాత బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్లో సైతం అధిక ధరలకు అమ్ముతున్నారు గతంలో కూడా ఇక్కడ అధిక ధరలకు అమ్మేవారిని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూరగాయల విక్రయాలు పట్టిక సూచన ప్రకారం అమ్మే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అనేకచోట్ల ప్రధాన రహదారుల్లో కూరగాయలు వివరించడం వల్ల రైతు బజార్ కి వచ్చే వారి సంఖ్య కొన్ని చోట్ల తగ్గింది. ధరల వల్ల కూడా కొందరు రాని పరిస్థితి ఉంది. దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. రైతులు మారు బేరగాళ్లు ఉంటే వారి నియంత్రిస్తే రైతులకు చాటుగా ఉంటుంది. బయట రైతుల దగ్గర కొందరు అతి తక్కువ ధరలకు కొని ఒకటి రెండు రేట్లు ఎక్కువగా అమ్ముకున్న సంఘటనలు కూడా ఉంటున్నాయి. కొన్ని వర్షాభావ పరిస్థితుల వల్ల కూడా ధరలు రేట్లు పెరిగినాయనటంలో సందేహం లేదు. ఉత్పత్తి తగ్గినప్పుడు రేట్లు పెంచడంలో అభ్యంతరం ఏమీ ఉండదు అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ధరలు హెచ్చుతగ్గులవుతుంటాయి. పట్టికలో చూపిన ప్రకారం అమితే అందరికీ ఆమోదం

### కొండెక్కిన కోడి గుడ్డు ధరలు

కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికి ప్రధాన కారణం కోడిగుడ్ల ఎగుమతులు లేకపోవడమేనని తెలుస్తోంది. ఒక్కో గుడ్డు ధర హోల్సేల్ మార్కెట్లో రైతు మార్కెట్లో ఏడు రూపాయలకు పైబడి ఉంది. అదే చిన్న చిన్న షాపులలో విక్రయించోట ఒకటి రెండు రూపాయలు ఇంకా ఎక్కువనే ఉంటాయి. కావున ప్రభుత్వం చర్యలు తీసుకొని పౌల్ట్రీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి రేట్లు తగ్గించే విధంగా సామరస్యపూర్వక వాతావరణంలో చర్చలు జరపాలని కోరుతున్నారు చికెన్ ధరలు సైతం గతంలో కంటే ఇటీవల రిటైల్ మార్కెట్లో 50 నుండి 100 వరకు పెరిగిందని తెలుస్తోంది. స్కిన్ లెస్ ఒక రేటు స్కిన్ తో ఒక రేటు కోడి ఒక రేటు. మీది ఏమైనా చికెన్ రేట్లు హెచ్ తగ్గులు కనబడుతుంటాయి. చికెన్ రేట్లు పెళ్లిళ్ల సీజన్ కావడంతో కూడా కావడంతో కూడా ఈ రేట్లకు ప్రధాన కారణం కావచ్చు అని భావిస్తున్నారు. ఏది ఏమైనా రేట్లు మాత్రం అటు కూరగాయలు చికెన్ ధరలు మటన్ ధరలు పెరిగాయని చెప్పవచ్చు. ఇది సామాన్యులకు మధ్యతరగతి కుటుంబ కుటుంబీకులకు అదనపు ఖర్చు గా చెప్పవచ్చు. ఆకు కూరల ఉత్పత్తి సైతం తగ్గిపోయి ఏవో ఒకటి అరా మార్కెట్లో కనిపిస్తున్నాయి.

## వ్యాక్సిన్ ల ద్వారా నివారించదగ్గ జబ్బుల (వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్) పై ప్రైవేటు వైద్యులకు అవగాహన శిక్షణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో (టీకాల ద్వారా నివారించగల వ్యాధులు) అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాల ద్వారా నివారించగల వ్యాధులను పూర్తిగా నియంత్రించాలంటే ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యు ఐ పి కింద ప్రతి అర్హత కలిగిన చిన్నారికి నిర్ణీత సమయానికి టీకాలు అందించడం ద్వారా మీజిల్స్, రుబెల్లా, పోలియో, డిఫ్తీరియా, పెర్టుసిస్, టిటానస్, హెపటైటిస్–బి, క్షయవ్యాధి, రోటా వైరస్ డయేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి డా. మోతీయా ప్రోగ్రాం ఆఫీసర్ డిస్టిక్ ట్రైనింగ్ టీం,, జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి కార్యాలయం, వ్యాధుల పర్యవేక్షణ, నివేదికల సమర్పణ, కేసుల గుర్తింపు, వ్యాధి నియంత్రణ చర్యలు మరియు టీకా కార్యక్రమం ప్రాముఖ్యతపై సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుపత్రుల పిల్లల డాక్టర్లు, స్కిన్ డాక్టర్లు ను ఉద్దేశించి, జ్వరం, ఒంటిపై దద్దుర్లు లక్షణాలతో వచ్చే పిల్లల కేసులను తప్పనిసరిగా గుర్తించి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి వివరాలను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయానికి వెంటనే అందజేయాలని కోరారు. అదేవిధంగా సంబంధిత పిల్లల తల్లిదండ్రుల పూర్తి చిరునామా, మొబైల్ నంబర్లు నమోదు చేయాలని సూచించారు.ఈ సమాచారం ఆధారంగా ప్రభుత్వ తరపున సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో ఫాలోఅప్ నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు, టీకాల స్థితి పరిశీలన, కుటుంబ సభ్యుల ఆరోగ్య పర్యవేక్షణ, ఇతర ప్రజారోగ్య చర్యలను చేపడతారని వివరించారు. ఇటువంటి సమయానుకూల సమాచారంతో వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం మరింత సులభమవుతుందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి డా. సాయి కుమార్, మెడికల్ ఆఫీసర్, డా. చేతన్, మెడికల్ ఆఫీసర్, మరియు డా. అమీనా నాజ్, మెడికల్ ఆఫీసర్, శిక్షకులుగా పాల్గొని వ్యాక్సిన్ ద్వారా నివారించదగ్గ జబ్బులు, గుర్తింపు, కేసుల నివేదికలు, ఏ ఈ ఎఫ్ ఐ కేసులు, కోల్డ్ చైన్ నిర్వహణ, వ్యాధి నియంత్రణ చర్యలపై సమగ్ర శిక్షణ అందించారు.జిల్లాలో వ్యాక్సిల ద్వారా నివారించదగ్గ జబులు నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వైద్యులు కూడా భాగస్వాములై ప్రతి అనుమానిత కేసును సకాలంలో నివేదించడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు పిలుపునిచ్చారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**మెట్ పల్లి, నేటి శుభోదయ :** మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈరోజు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ గారిని కలిసి కార్మికుల సమస్యల మీద మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని. 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని అన్నారు.2016 సంవత్సరంలో కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేయడం జరిగింది. అప్పుడున్నటువంటి మున్సిపల్ అధికారులు కార్మికులకు క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులు అమలు చేస్తామని తేది:16/07/2016 నాడు సర్కులర్ నెంబర్: 741/2014 /M2 -2 కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, మరియు అన్ని విభాగాల్లో పనులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులందరికీ అమలు చేస్తామని రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కార్మికులందరికీ సబ్బులు, నూనెలు, చెప్పులు, డ్రెస్సులు, అన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నేటికీ మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో అమలు కాకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ లు మా పరిధిలో ఉన్నటువంటి అన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్, జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఉల్లెందుల శ్రీను అంతడుపుల అనిల్, లంక సంజీవ్, వాల్కోట్ నరేష్, డి అశోక్ అలాగే 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, మైలారపు రాము తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల క్రితమే మరణించిన వ్యక్తి పేరుతో నకిలీ ఆధార్

### - భూ అనుమతుల కోసం భారీ మోసం బట్టబయలు

**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలో నకిలీ ఆధార్ కార్డు ద్వారా రెవెన్యూ అధికారులను మోసం చేసి భూ అనుమతులు పొందేందుకు చేసిన ప్రయత్నం వెలుగులోకి రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేశంపేట తహసీల్దార్ శ్రీ తూర్పు రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించారు.ఫిర్యాదు ప్రకారం, తొమ్మిదిరేకుల గ్రామంలోని సర్వే నెం.34/RUU భూమికి డిజిటల్ సైనింగ్ పొందేందుకు సమర్పించిన దరఖాస్తులో సుమారు 40 సంవత్సరాల క్రితమే మరణించిన వ్యక్తి పేరుతో నకిలీ ఆధార్ కార్డు సృష్టించి, మీ–సేవ ద్వారా అప్లోడ్ చేసినట్లు గుర్తించారు. ఈ విధంగా రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతులు పొందేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ప్రాథమిక విచారణలో ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన మేకల వెంకటయ్య నకిలీ ఆధార్ కార్డు తయారు చేసి వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ప్రభుత్వ సేవలు, భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర అధికారిక ప్రక్రియల్లో నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ధృవపత్రాలు లేదా ఫోర్జరీ పత్రాలను వినియోగించడం తీవ్రమైన నేరమని కేశంపేట పోలీసులు హెచ్చరించారు. దర్యాప్తులో లభించే ఆధారాల మేరకు సంబంధిత వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టబద్ధమైన పత్రాలతోనే ప్రభుత్వ సేవలను పొందాలని సూచించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620